# వలసల నివారణకు చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు**

**పెద్దకడుబూరు, నవంబరు 11, ప్రభాతవార్త :** వలసల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులోని సచివాలయం-2లో పలు సమస్యల పరిష్కారం దృష్ట్యా కలెక్టర్ కోటేశ్వరరావు మండల అధికారులు, గ్రామప్రజలతో చర్చించి నివేదికను స్వీకరించారు. అనంతరం వలసల నివారణ నిమిత్తం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలసల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి పనులు లేక వలసలు వెళ్తున్నారా..లేక జీవనోపాధికి సరైన ఉపాధి పనులు లేక వలసలు వెళుతున్నారా.. అనే విషయాలపై ఆయన గ్రామప్రజలతో చర్చించి అడిగి తెలుసుకున్నారు. సరైన వేతనాలు లేక చేసేదేమీ లేక బతుకుతెరువు కోసం దూర ప్రాంతాలకు వెళ్తున్నామని అలాగే అధిక వర్షాల ప్రభావం కారణంగాను లేక పెట్టుబడులకు మరియు దిగుబడి లేక జీవనోపాధికై దూర ప్రాంతాలకు వలసలు వెళ్లవలసిన పరిస్థితి నెలకొందని గ్రామప్రజలు ఆయనకు తెలియజేశారు. వలసల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య మంత్రికి నివేదిక పంపడం జరుగుతుందని కలెక్టర్ గ్రామప్రజలకు తెలియజేశారు.



గ్రామాల్లో నిరుద్యోగులు సరైన ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్న నిరుద్యోగులకు ప్రభుత్వం అందించే పథకాల గురించి ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ కమిటీ వచ్చే వారంలో గ్రామంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ప్రభుత్వం అందించే పథకాలకు లబ్ధిపొందుతుంటారని కలెక్టర్ చెప్పడం జరిగింది. సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, తహశీల్దార్ వీరేంద్రగౌడ్, ఎంపిడిఓ వెంకటరమణప్ప, పిఆర్ఏఈ మల్లయ్య, వ్యవసాయాధికారి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారతరత్న మౌలాన అబ్దుల్ కలాం ఆజాద్ వేడుకలు..

**కర్నూలు, నవంబర్, 11, ప్రభాతవార్త :** భారతీయులు అందరూ కలిసకట్టుగా ఉండేందుకు ఎంతో కృషి చేసిన మానవతావాది భారతరత్న మౌలాన అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిన జాతీయ విద్యా దినోత్సవం మరియు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ దినోత్సవంగా జరుపుకోవడం చాలా సంతోషకరమని కర్నూలు శాసన సభ్యులు హఫీజ్ ఖాన్ పేర్కొన్నారు. కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో భారతరత్న మౌలాన అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవం మరియు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, కర్నూలు నగర పాలక సంస్థ మేయర్ బివై.రామయ్య, పాణ్యం శాసన సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూలు శాసన సభ్యులు హఫీజ్ ఖాన్ పాల్గొన్న జ్యోతి ప్రజ్వలన మౌలాన అబ్దుల్ కలాం ఆజాద్ గారి చిత్ర పటానికి పూలమాల వేసి వారికి నివాళలర్పించారు. ఈ సందర్భంగా కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ మౌలాన అబ్దుల్ కలాం ఆజాద్ గారు బడుగు బలహీనవర్గాల కోసం, స్వాతంత్రం కోసం ఏ విధంగా పాటుపడ్డారని అందరూ తెలుసుకోవాలన్నారు. మౌలాన అబ్దుల్ కలాం ఆజాద్ గారు 1888వ సంవత్సరంలో మక్కాలో జన్మించారన్నారు. వారు ఎంతో ఉద్యమ స్ఫూర్తి కలిగిన వ్యక్తి అన్నారు. ప్రజల్లో ఉత్సాహం రావడానికి ఒక సాహితీవేత్తగా ఎన్నో పత్రికలను నడిపారన్నారు. మౌలాన అబ్దుల్ కలాం ఆజాద్ గారు అసలైన పేరు మొహిద్దిన్ అహ్మద్ అని తెలిపారు. వారు ఎక్కడికి వెళ్లిన ప్రజలను చైతన్య పరుస్తూ చేస్తున్న ప్రసంగాలకు గుర్తుగా వారికి అబ్దుల్ కలాం అనే బిరుదుతో గౌరవించారన్నారు. ఇక వారు



రాసే సాహిత్యలకు ఆజాద్ అనే కలం పేరుతో సత్కరించారు. వీరి ముఖ్యంగా హిందూ, ముస్లిం విభజన కాకుండా ఎంతో కృషి చేశారన్నారు. 1947లో మొదటి విద్యాశాఖ మంత్రిగా నియమింపబడి సుమారు 11 సంవత్సరాలు పనిచేశారన్నారు. మహిళలు చదువుకోవాలనే ఉద్దేశంతో ఆ కాలంలోనే ఎంతో కృషి చేశారన్నారు. విద్యకు ఎంతో ప్రామాణికంగా ఉన్న యూనియన్ గ్రాంట్స్ కమీషన్ స్థాపించింది వారేనన్నారు. ఢిల్లీలో సామ్యామ్య జామియా మిల్లియా ఇస్లామీయా యూనివర్సిటీని స్థాపించింది వారే అన్నారు. మౌలాన అబ్దుల్ కలాం ఆజాద్ గారిని స్మరించుకుంటు అలాగే విద్య మీద శ్రద్ధ చూపించాలని మంచి ఉద్దేశంతో 2008వ సంవత్సరం నుండి జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమం అనంతరం మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ గారిపై కళాశాలలో నిర్వహించిన ఉపన్యాసం మరియు వ్యాసరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు కార్యక్రమానికి హాజరైన ప్రజా ప్రతినిధులు మరియు అధికారుల చేతుల మీదుగా షీల్డ్ మరియు ప్రశంసా పత్రాలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమాధికారి మహబూబ్ బాషా, మైనారిటీ సిబ్బంది, ముస్లిం సోదరి, సోదరీమణులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సిద్ధన్న హత్య ధర్యాప్తు లేకుండా కేసును మూసేసారు..!

**- వైసీపీ, పోలీసులు కుమ్మకై ఇసుక దందా**

**- జాతీయ టీడీపీ ఉపాధ్యక్షుడు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి**

**కోడుమూరు, నవంబర్ 11, (ప్రభాతవార్త) :** కోడుమూరు పట్టణంలో పట్టపగలు గత నెల 19న జరిగిన తెలుగు దేశం పార్టీకి చెందిన కురువ సిద్ధన్న హత్యపై ఎలాంటి ధర్యాప్తు లేకుండా 24 గంటల్లో పోలీసులు కేసును మూసేసారని జాతీయ టీడీపీ ఉపాధ్యక్షుడు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి ఆరోపించారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కోట్ల వైసీపీ అవలంభిస్తున్న కుట్ర రాజకీయాలపై తీవ్రస్థాయిలో విరుచుకుబట్టారు. అధికార బలంలో ఈ రోజు కేసును తప్పు దోవపట్టించినా ఈ కేసుకు అసలు కారకులను వదిలేదన్నారు. ఇక్కడ అన్నీ పట్టపగలే ఇసుక దందా, మట్కా, సారాయి విక్రయాలు అడ్డుఅదుపు లేకుండా సాగిస్తున్న వైసీపీ దౌర్జాన్యాలు పరాకాష్టగా నిలిచియా న్నారు. అంతటా వ్యక్తి గత ఆదాయాలను వెతుకుంటూ వారి దోపిడికి పోలీసులతో చేతులు కలిపి ఇసుక, ఎర్రమట్టి తరలిస్తూ జేబులు నింపుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి నేతలకు ప్రజలు, రైతులు సంక్షేమాలు పట్టవన్నారు. గత మూడేళ్లుగా ఈ ప్రాంతంలో రైతులకు సాగు నీరు లేక పెద్ద నష్ట పోతున్న అన్నదాతను ఆదుకునేందుకు మంత్రులు కానీ, ఎమ్మెల్యేలు కానీ ఏ ఒక్కరూ ముందుకు రావడం లేదని విమర్శించారు. అంతే గాక ప్రతి ఏటా



ఖరీఫ్, రబీ సీజన్ ప్రారంభానికి ముందుగా తప్పని సరిగా నిర్వహించాల్సిన ఐఏబి సమావేశాలు నిర్వహించాల్సి ఉండగా ఈసమావేశాలు కూడా మూడేళ్లు నుంచి నిర్వహించడం లేదని కోట్ల వెల్లడించారు. దీంతో నీటి పారుదల కింద ఇక్కడ ఉన్న తుంగభద్ర, గాజులదిన్నె ప్రాజెక్టుల కింద సాగు చేసే రైతులకు పంటల సాగు దిన దిన గండంలా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఈ ఏడాది రబీ సీజన్‌లో సాగు చేసే రైతులకు వైకాపా ప్రభుత్వం పంటల సాగుపై గ్యారెంటీ ఇవ్వాలని డిమాండు చేశారు.

# కొట్టంలోనే విద్యుత్.. కంట్రోల్ రూమ్..!

**: పాదులకే పరిమితమైన భవన నిర్మాణం**



**జూపాడుబంగ్లా ,నవంబర్ 11 ప్రభాతవార్త :** అదికారుల నిర్లక్ష్యం కారణంగా విద్యుత్ ఉపకేంద్రం కంట్రోల్ రూమ్ కొట్టంలోనే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. జూపాడుబంగ్లా మండలంలోని పారుమంచాల విద్యుత్ ఉప కేంద్రం పరిస్థితి ఇది. విద్యుత్ లోఓల్టేజ్ సమస్య నివారించేందు కోసం అదనంగా పారుమంచాల గ్రామ సమీపంలో 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సబ్‌స్టేషన్ నిర్మాణ సమయంలో విద్యుత్ కంట్రోల్‌రూమ్ కూడా నిర్మించారు. అయితే ఆ కంట్రోల్ రూమ్ శిధిలావస్థకు చేరడంతో నూతన భవన నిర్మాణం కోసం ప్రభుత్వం రూ 6లక్షలు నిధులు మంజూరు చేసింది. ఈ భవన నిర్మాణం పనులను అధికార పార్టీకి చెందిన కాంట్రాక్టర్ దక్కించుకున్నారు. రెండేళ్ల క్రితం ఉన్న భవనాన్ని కూల్చి వేసి నిర్మాణం కోసం పాదులు తీయడం జరిగింది. విద్యుత్ కంట్రోల్ రూమ్‌ను తొలగించిన కాంట్రాక్టర్ నిర్మాణ పనులను మరిచారు. విద్యుత్‌శాఖ ఉన్నతాదికారులు కూడా కంట్రోల్ నిర్మాణంపై ద ృష్టి పెట్టకపోవడంతో విద్యుత్ సిబ్బందికి శాపంగా మారింది. విద్యుత్ సబ్‌స్టేషన్ ఆపరేషన్ కోసం తాత్కాలికంగా తడకల కొట్టంలో ఆపరేషన్ ప్యానల్ బోర్డును ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూమ్ లేని కారణంగా వర్షాలకు ఆపరేటర్లు గ్రామాలకు విద్యుత్ సరఫరా చేసేందుకు నరకయాతన పడుతున్నారు. రాత్రి అయిందంటే ఆపరేటర్లు భయం గుప్పెట్లో కాలం వెళ్లదీయాల్సిన పరిస్థితి. విషసర్పాలు సంచిరిస్తుండంతో రాత్రివేళ్ల కరెంట్ పోతే సిబ్బంది కొట్టంలోకి వెళా ్ళంటనే భయాందోళనకు గురవుతున్నారు. భవన నిర్మాణం పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు చేయకుండా పత్తాలేకుండా పోవడంతో నిర్మాణం పనులు పాదులకే పరిమితమైయాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ కంట్రోల్ రూమ్ నిర్మాణం పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# విద్యావిధానంలో వినూత్న విద్యాసంస్కరణలు ప్రవేశపెట్టిన మౌలాన

**నంద్యాల విద్య, నవంబరు 11, ప్రభాతవార్తః** విద్యావిధానంలో వినూత్న సంస్కరణలు ప్రవేశపెట్టి ఉత్తమ విద్యాబోధన అందించెందుకు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ పేద విద్యార్థులందరిని పాఠశాలకు పంపి చక్కటి విద్యాబోధన అందించేందుకు తల్లిదండ్రుల బాధ్యత ఎంతో ఉందని అందుకు మౌలాన ప్రవేశపెట్టిన విద్యాసంస్కరణలే మార్గదర్శకమని జిల్లా కలెక్టర్ డా.మనజీర జిలాని సామూన్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో భారతరత్న జనాబ్ మౌలాన అబ్దుల్ కలాం అజాద్ 134వ జయంతి వేడుకల జాతీయ విద్యదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ, ఉర్దు అకాడమి మాజీ చైర్మన్ నౌమాన్‌లు పాల్గొని అబ్దుల్ కలాం అజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం మనబడి నాడు నేడు కార్యక్రమం కింద విద్యావిధానంతో అందరికి చదువు అందాలన్న



విధానంతో చేస్తున్న ప్రయత్నాలు స్వాగతించాలని తెలిపారు. విద్యార్థులు వలసలు వెళ్లకుండా సీజనల్ హాస్టళ్ల కూడ ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతిపాఠశాలలో ఇంగ్లీషు మీడియం ఏర్పాటు చేసి విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా తయారు చేస్తున్నామన్నారు. దేశంలో తొలి విద్యాశాఖ మంత్రి 11 సంవత ్సరాలు చేసి విద్యారంగంలో సమూల మార్పులు తీసుకువచ్చారని మౌలానాను కొనియాడారు. అనంతరం వివిధ పాఠశాలల విద్యారు ్థలకు వ్యాసరచన, వకృత్వపు పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యారు ్థలకు బహుమతులు ప్రధానం చేశారు.

# ప్రైవేట్ వైద్యశాలలను తనిఖీచేసిన డీఎంఅండ్‌హెచ్‌వో వెంకటరణ

**- రెండు ఆసుపత్రులకు అనుమతులులేవని గుర్తించిన డీఎంఅండ్‌హెచ్‌వో**

**- లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు**

**బేతంచెర్ల, నవంబర్11, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రైవేట్ వైద్యశాలలను తనిఖీచేసిన నంద్యాల జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి ఆర్.వెంకటరమణకు నివ్వెరపోయే నిజాలు బయటపడ్డాయి. పట్టణంలోని మమత, వెంకటసాయి వైద్యశాలలు దాదాపుగా సంవత్సరం క్రితం నుండి హోరెత్తే ప్రచారాలు చేస్తూ వైద్యసేవలు ప్రారంభించాయి. అయితే ఎలాంటి అనుమతులు లేకుండా ఆ వైద్యశాలను నిర్వహిస్తున్నారని తనిఖీల్లో బట్టబయలు కావడంతో డీఎం అండ్‌హెచ్‌వో సైతం నివ్వెరపోయారు. పట్టణంలోని పలు వైద్యశాలల్లో లింగనిర్ధారణ పరీక్షలు జరుగుతున్నాయని అందిన ఫిర్యాదు మేరకు తనిఖీలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఆయా వైద్యశాలల నిర్వాహకులను లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించడం తోపాటు ఇది వరకు ఏమైనా చేశారా అని ఆరా తీశారు. భవిష్యత్‌లో తాము వివిధ కోణాల్లో నిజాలను నిగ్గతేల్చి వైద్యశాలను సీజ్ చేయడం జరుగుతుందని



హెచ్చరించారు. ప్రస్తుతం జరుగుతున్న భృణహత్యలను అరికట్టేందుకు ప్రతిఒక్కరు బాధ్యతగా లింగనిర్ధారణ పరీక్షలు జరిగే వైద్యశాలల సమాచారం అందించాలని ఆయన కోరారు. ఇప్పటికే లింగ నిష్పత్తిలో స్త్రీల శాతం పూర్తిగా తగ్గిపోయిందని అన్నారు. ఆడపిల్లలను బతికించేందుకు ప్రతిఒక్కరు పనిచేయాలని కోరారు. ఆయా వైద్యశాలలో ఉన్నటువంటి స్కానింగ్ మిషన్లకు కాలంతీరినట్లు ఆయన తెలిపారు. వాటిని పునరుద్దరణ చేసుకోవాలని వైద్యశాలల నిర్వాహకులకు సూచించారు. అనంతరం సిమెంట్‌నగర్‌లో జరుగుతున్న ఫిజిషియన్ శిబిరాన్ని పరిశీలించి గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పోషకాహారం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలోని ఇళ్లముందు ఉన్నటువంటి అపరిశుభ్రత, మురికినీటి వాడకం వల్ల వచ్చేటువంటి వ్యాధుల పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆర్ఎస్ రంగాపురంలోని పీహెచ్‌సీని పరిశీలించి సిబ్బంది పనితీరు పట్ల అసహనం వ్యక్తం చేసి సమయపాలన పాటించకపోతే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే ప్రజావైద్యశాలను జిల్లా వైద్యాధికారి వెంకటరమణ తనిఖీ చేశారు. ఆయనతోపాటు డాక్టర్ శివకుమార్, గురుకుమార్, ఏఎన్ఎంలు పుల్లమ్మ, అమల, హెల్త్ అసిస్టెంట్ రామాంజనేయులు, నూర్జహాన్, రవీంద్రనాయక్ తదితరులు ఉన్నారు.

# అర్హులందరికి ప్రభుత్వ.. సంక్షేమ పథకాలు

**: పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి**

**పత్తికొండ, నవంబర్11, ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలో 6వ సచివాలయ పరిధిలో ఉన్న మా ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలు అర్హులందరికి అందిస్తున్నామని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. పట్టణంలోని 19,20 వార్డులలో ఇంటింటికి వెళ్లి వైఎస్సార్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరే విధంగా మా ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ, వలంటరీ వ్యవస్థను తీసుకువచ్చిందన్నారు. ప్రతి లబ్ధిదారుడికి ఏదో ఒక పథకం అందుతుందని ఆమె అన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవినీతి లేకుండా లబ్ధిదారులకు వారి వారి ఖాతాల్లో నగదును జమ చేస్తున్నరన్నారు. పట్టణంలో 20వ వార్డులో సీసీ రోడ్లు వేయలేదని, నడిరోడ్డులోనే విద్యుత్ స్తంభాలు ఉన్నాయని పందికోన ఈరన్న సందులో సీసీ రోడ్లు వేయలేదని ఎంత మంది అధికారులకు విన్నవించుకున్న సీసీ రోడ్లు వేయలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కొంత మంది అధికారులు గడప గడప కార్యక్రమానికి దుమ్ము కొడుతున్నరన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టరన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు దుమ్ము కొట్టే అధికారుల పై నిఘా వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నారాయణదాస్, సర్పంచ్ కొమ్ము దీపికా, మాజీ ఎంపిపి నాగరత్నమ్మ, మాజీ సర్పంచ్ సోమశేఖర్, వేణు, పల్లె ప్రతాప్‌రెడ్డి, లలిత హోటల్ రామచంద్ర, ఉమాన్న, మల్లికార్జునరెడ్డి, గుండు మహమ్మద్, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



# 16న టీడీపీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు రాక

**పత్తికొండ, నవంబర్11, ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణానికి ఈనెల 16వ తేదిన టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రానున్నట్లు పత్తికొండ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ కె.ఇ.శ్యామ్‌బాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రం ఇదేమి కర్మ బాబో అనే కార్యక్రమానికి పత్తికొండ నియోజకవర్గానికి వస్తున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిపాలన విధానం సక్రమంగా లేనందున ఇదేమి కర్మ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి రాష్ట్రంలో రోడ్ల దుస్థితి, రా ష్ట్రాన్ని పరిపాలించడంలో ప్రభుత్వం విఫలం చెందడం, ప్రజా సమస్యలను పరిష్కరించడంలేదని, గ్రామ సచివాయాలను తీసుకువచ్చి ఒకరిద్దరు పనిచేసే పనిని ఎనిమిది మందితో పనిచేయిస్తున్న ప్రజా సమస్యలు పరిష్కరించలేకపోతున్నారని అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండడంలేదన్నారు. రాష్ట్రంలో పోలీసులను అడ్డుపెట్టుకుని పరిపాలన సాగిస్తున్నారని ఇది రౌడీ రాజ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉందన్నారు. రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కులను హరించే విధంగా పరిపాలన కొనసాగిస్తున్నరన్నారు. రాజ్యాంగ హక్కులను కాలరాసే విధంగా ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేస్తున్నరన్నారు. రాష్ట్రంలో దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని ఇలాంటి సమస్యల పై నియోజకవర్గ ప్రజలతో మాట్లాడానికి, చర్చించడానికి వస్తున్నట్లు తెలిపారు.

# పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు - ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లె, నవంబర్11, ప్రభాతవార్త:**

కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పలుకూరు 3వ సచివాలయం పరిధిలో గల గోవిందిన్నె, దేవనగర్, ఇల్లూరుకొత్తపేట గ్రామ సచివాలయ పరిధిలో గల మిట్టపల్లె గ్రామాలల్లోఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే ఆయా గ్రామాలకు చేరుకోగానే మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. ఈ మేరకు ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికి అందాలంటే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. జగనన్న ప్రభుత్వం అధికారం చేపట్టి మూడు సంవత్సరాలు అయిందని పాదయాత్రలో ఇచ్చిన హామీలలో భాగంగా అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. ఇంకా అర్హులైన వారు ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకుంటే వారికి కూడా సంక్షేమ పథకాలు అందేటట్లు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆదేశించారు. అదే విధంగా మిట్టపల్లె గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు కున్నూరూ శ్రీనివాసరెడ్డి వైఎస్సార్ పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నాయకులతో సమానంగా శ్రీనివాసరెడ్డికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నిత్యం ప్రజల కోసం కష్టపడే నాయకుడు మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన ముఖ్యమంత్రిగా ఉంటే అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా కూడా ప్రజలు వైసీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ బనగానపల్లె మండల కన్వీనర్ గుండం నాగేశ్వరరెడ్డి, వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, సర్పంచ్ కోనేటి సుమలత, ఉపసర్పంచ్ శివకృష్ణ, ఎంపిటిసి



వెంకటేశ్వర్లు, వార్డుమెంబర్లు వెంకటరమణ, ప్రసాద్, గోవిందిన్నె గ్రామ వైసీపీ నాయకులు వెంకటయ్య, మధు, శంకర్‌రెడ్డి, ప్రసాద్, బద్రి, బోయ బాలమద్ది, శ్రీను, నారాయణ, బసవయ్య, సాయిబాబా, దేవనగర్ గ్రామ వైసీపీ నాయకులు బాలు, సుధాకర్, మద్దిలేటి, రాము, అనిల్, మిట్టపల్లె వైసీపీ నాయకులు కాటసాని రామకృష్ణారెడ్డి, దస్తగిరిరెడ్డి, సునీల్ కుమార్‌రెడ్డి, చిన్న రామకృష్ణారెడ్డి, రామసుబ్బిరెడ్డి, లోకేశ్వరరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, బాల ఉగ్రం, ఓబులేసు, దస్తగిరి, రఘురామ్, లాజర్, వెంకటేశ్వర్లు, మనోహర్, మనోజీ, ఎంపిడివో శివరామయ్య, మండల అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

## మౌలాన అడుగుజాడల్లో విద్యార్థులు నడవాలి - మున్సిపల్ చైర్మన్

**నంద్యాల హాస్పటల్, నవంబరు 11, ప్రభాతవార్త:** దేశం గర్వించదగ్గ మహానీయుడు మౌలాన జయంతి వేడుకల సందర ్భంగా రావూస్ కళాశాలలో విద్యార్థులతో ప్రతే ్యక కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ సుంకయ్య అధ్యక్షతన నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా పాల్గొన్నారు. ఈసందర ్భంగా ఆమె మాట్లాడుతూ పరిపాలనదక్షుడైన మౌలాన అబ్దుల్ కలాం అజాద్ అడుగుజాడల్లో విద్యార్థులు నడవాలని సూచించారు. విద్యారంగానికి ఎనలేని కృషిచేసిన మౌలాన గురించి ఆయన దేశభక్తి గురించి విద్యార్థులకు వివరించారు. లౌకికభావంతో భారతదేశంలో ఉన్నత విద్యకు కృషిచేసిన వివరాలను తెలియపరి చారు. అల్‌మేవా గౌరవాధ్యక్షులు అబులైజ్, కార్యదర్శి సలీమ్‌లు అధ ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇంటర్ విద్యార్థులు ఇంగ్లీషు మీడియంలో కష్టపడి చదివి ఉన్నతశిఖరాలను చేరుకోవాలని కోరారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. సమావేశంలో మహమ్మద్ రఫీ, జమా కాశీం, సైపుల్లా, మునిర్, అమీరుద్దిన్, కళాశాల పాఠశాల సిబ ్బంది పాల్గొన్నారు.

## వడ్డెరలను ఓటుబ్యాంకుగా చూడొద్దు - ఎన్నికల్లో సత్తా చూపుతాం

**నంద్యాల విద్య, నవంబరు 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వడ్డెర కుల సంఘాలను ఓటు బ్యాంకుగానే చూస్తు_న్నారని గతంలో ముఖ్యమం త్రికి, ఎంపీ, ఎమ్మెల్యేలకు ప్రతినియోజకవర్గంలో మెమోరాండం ఇస్తు వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరామని ఇంతవరకు ఎలాంటి స్పందన లేకపోవడం దారుణమని వచ్చే ఎన్నికల్లో మా సత్తాచూపుతామని వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల సుబ్బరాయుడు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయంఓ ఎదురుగా రిలేనిరాహారదీక్షలో పాల్గొన్నారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ పాలకపక్షం, ప్రతిపక్షాలు వడ్డెరలను కేవలం ఓటుబ్యాంకుగానే చూస్తున్నాయని రాబోయే 2024 ఎన్నికల్లో మా వడ్డెరలకు ఎస్ట్ర హక్కు ఏవరైతే కల్పిస్తారో వారి వెనుకే ఉండి వారి గెలుపుకు కృషిచేస్తామన్నారు. అనంతపురం జిల్లా నేషనల్ ఓసిసిఐ ప్రసిడెంట్ లక్ష్మీదేవమ్మ మాట్లాడుతూ వెనుకబాటు తనానికి గురైన మా కులాన్ని అదుకోవాలన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో వడ్డెరలను బిసి ఎ లుగా చేర్చి తీరని అన్యాయం చేశారన్నా రు. ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వడ్డె బాలనరసింహులు, జాతీయ హ్యూమన్ రైట్స్ అర్గనైజేషన్ సెక్రెటరీ వడ్డె గోపాల్, సంపంగి శివకృష్ణ, కుంచపు చిన్న, చల్లా వెంకటేష్, శ్రీనివాసులు, ఎల్లా రామకృష్ణ పాల్గొన్నారు.

## ఆసుపత్రి సిబ్బందిని విధుల నుండి తొలగింపు

**కరూ ్నలు క్రైం, నవంబరు 11, ప్రభాతవార్త:** కరూ ్నలు ప్రభుత్వ సర్వజన పోర్ట్‌క్లాస్ ఎంపాయిస్ గైనిక్ డిపార్టుమెంటు నుంచి కొందరు రోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని వచ్చిన ఫిర్యాదుల అధారంగా ముగ్గురు అసుపత్రి సిబ ్బందిని తొలగించినట్లు అడినల్ డిఎంఈ అండ్ సూపరింటెండెంట్ డా.నరేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ మా దృష్టి ్కి ఇచ్చిన అనంతరం వారిపై విచారణ అదేశిస్తు ఆసుపత్రిలో నిజనిర్ధారణ కమిటీ నియమిస్తు అనంతరం వారిపై విచారణ జరిపాము అనంతరం వారు డబ్బులు తీసుకోవడం నిజమే అని తెలియడంతో వారిపై చర్య తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం శుక్రవారం కలెక్టర్, డిఎంఈ అదేశాల మేరకు అసుపత్రి సిబ్బందిని తొలగిస్తు ఉత్తర్వులు జారిచేసినట్లు తెలిపారు. ఎంఎన్ఓ బాలనాయక్, ఎఫ్ఎంఓ బి సువర్ణమ్మ, ఎం పద్మావతీ, శానిటేషన్ సిబ్బంది (ఏ వన్) గోపాల్‌లను విధుల నుంచి తొలగిస్తు ఉత్తర్వులు జారీచేశారు. అసుపత్రి సిబ్బంది మరియు ఏవరైనా ఇలాంటి అవినీతికి పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసుపత్రిలో పనిచేయు సిబ్బంది తమ విధుల పట్ల అలసత్వం వహించినా, అవినీతికి పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## సమగ్ర పంటల యాజమాన్యం కోసం పొలం బడి

**బండిఆత్మకూరు, నవంబరు 11, ప్రభాతవార్త:** వ్యవసాయంలో చీడ పీడలను అరికట్టడానికి రైతులు వాడే రసాయనిక ఎరువులు, పురుగుమందుల వినియోగం వల్ల, సాగు ఖర్చుతో పాటు నాణ్యత లేని ఉత్పత్తులను పండించడం ద్వారా రైతులు పండించిన పంటలకు డిమాండ్ లేకపోడం వల్ల రైతులు అన్నివిధాలుగా నష్టపోవడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం శాస్త్రీయమైన సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు అనుసరించడానికి డా.వైయస్ఆర్ పొలం బడి కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పించనున్నారు. అందులో భాగంగా శుక్రవారం బండిఆత్మకూరు మండలంలోని పెద్దదేవులాపురం గ్రామంలో డా.వైయస్ఆర్ పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎఇఓ సునంద, గ్రామ వ్యవసాయ సహాయకురాలు సుహాషిని మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ నికర ఆదాయం నాణ్యమైన దిగుబడి పొందుటకు సహజసిద్ధమైన వనరులతో సాగుచేయుట, భూసార పరీక్షలను బట్టి సేంద్రియ ఎరువులను వాడుట, రసానియక ఎరువులను తగ్గించడం ద్వారా నాణ్యమైన ఉత్పత్తులను పండించడమే కాకుండా బహిరంగ మార్కెట్‌లో రైతులు పండించిన పంటలకు డిమాండ్ ఉంటుందని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు శ్రీదర్, సుమలత, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా అమ్మవారికి ప్రత్యేక పూజలు

**గడివేముల, నవంబర్11, ప్రభాతవార్త ;** మండలంలోని గడిగరేవుల గ్రామ సమీపంలో ఎర్రమల కొండలలో వెలిసిన శ్రీ దుర్గా భోగేశ్వరం లో కార్తీకమాసం శుక్రవారం పురస్కరించుకుని దుర్గా అమ్మవారికి అర్చకులు గిరిధర్‌శర్మ ఆధ్వర్యంలో విశేషమైన కుంకుమార్చన, అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే దుర్గా సమేత భోగేశ్వర స్వామికి ఆలయ ప్రధాన అర్చకులు శ్యాంసుందర్‌శర్మ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు గిరిధర్‌శర్మ మాట్లాడుతూ భక్తులు భోగేశ్వరంలోని పంచమకోనేరులలో స్నానమాచరించి దుర్గాసమేత భోగేశ్వరస్వామిని దర్శించుకుని అనంతరం దుర్గా అమ్మవారికి కుంకుమార్చన చేయించి తదుపరి అమ్మవారికి వడి బియ్యం సమర్పించడం వల్ల భోగభాగ్యాలు ప్రసాదిస్తుందని, సకల సంపదలు కలుగుతాయని, కోరిన కోరికలు నెరవేరుతాయని, సంతానప్రాప్తి కలుగుతుందన్నారు.

## కనకదాస్ జయంతి వేడుకలు

**ఆస్పరి, నవంబరు 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో కురువ సంఘం ఆధ్వర్యంలో శ్రీ భక్తకనకదాసు 535వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా భక్తకనకదాసు చిత్రపటానికి పూలమాల వేసి మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శంకరమ్మ, పులికొండ రంగన్న, కురువ సంఘం నాయకులు రాజన్నలు మాట్లాడుతూ భక్తకనకదాసు కురువ కులంలో జన్మించడం మా అదృష్టమన్నారు. శేఖర్, ఈశ్వరప్ప, ధనుంజయ, నరేష్, నల్లారెడ్డి, వసంత తదితరులున్నారు.

## గణమద్దిలేటి యాదవ్ మృతికి బీసీ ఇందిరారెడ్డి సంతాపం

**బనగానపల్లెరూరల్, నవంబర్11, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామానికి చెందిన పి.బి.గణమద్దిలేటి యాదవ్ (48)అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి గ్రామానికి చేరుకుని గణమద్దిలేటి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## భక్తకనకదాసు 535వ జయంతి వేడుకలు

**హొళగుంద, నవంబరు 11, ప్రభాతవార్త :** భక్తకనకదాసు 535వ జయంతి వేడుకలు శుక్రవారం మండల పరిధిలోని పెద్దహ్యాట, కోగిలతోట గ్రామాల్లో మాదాసి-మాదారి కురువలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్త మోహన్‌ప్రసాద్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావశేషప్ప, గ్రామపెద్దలు, కనకశ్రీ యూత్ నాయకులు మాట్లాడుతూ మాదాసి-మాదారి సామాజిక వర్గంలో శ్రీభక్త కనకదాసు జన్మించడం మా సామాజిక వర్గానికి ఎంతో అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఉడిపిలో శ్రీకృష్ణ దర్శనానికి వెళితే అక్కడున్న బ్రాహ్మణులు దర్శనం చేసుకోనీయకుండ మీరు శూద్రులు తక్కువ కులం వారు మీరు గుడిలోపలికి రాకూడదని గెంటేయడం జరిగిందని వెంటనే కనకదాసు ఇంకోవైపు వెళ్లి శ్రీకృష్ణుడిని మనస్ఫూర్తిగా తలుచుకుని నాకు నీ దర్శనం కావాలని అడగడంతో శ్రీకృష్ణుడే ఆయన కూర్చున్నవైపు తిరిగి దర్శనం ఇవ్వడం జరిగిందని అందుకే ఇప్పటికి కూడా ఉడిపిలో శ్రీకృష్ణ దేవాలయంలో కచ్చితంగా కనక కిటికీ అని పేరు ఉందన్నారు. ఇప్పటికీ శ్రీకృష్ణ దర్శనాన్ని చేసుకోవాలంటే భక్తులు కనక కిటికీ నుంచే దర్శనం చేసుకుంటారని ఇప్పటికీ ఆ ఆచారం కొనసాగుతూనే ఉందన్నారు. అంతకుముందు భక్తకనకదాసు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రంగప్ప, ఎర్రిస్వామి, బీరప్ప, వీరభద్రప్ప, వీరేష్, గర్జప్ప, ఈరన్న, నిజప్ప, వసికేరి, సోమశేఖర్, శేషప్ప, బసవ, వీరేష్, యువకులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ దాసనాయక్ అధ్యక్షతన శ్రీ భక్తకనకదాసు జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంపిపి తనయుడు ఈసా, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్ప, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, కనకశ్రీ యూత్ నాయకులు పాల్గొన్నారు.

## వలసల నివారణలో ప్రభుత్వం విఫలం

– వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి నారాయణ

**దేవనకొండ, నవంబరు 11, ప్రభాతవార్త :** వేసవి రాకముందే రబీ సీజన్‌లోనూ విపరీతంగా వలసలు ఉంటున్నాయని వలసల నివారణలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి నారాయణ విమరి ్శంచారు. రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రెండవ మండల మహాసభ మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో శుక్రవారం జరిగింది. ముందుగా సంఘం పతాకాన్ని వ్యకాస సీనియర్ నాయకులు కెపి రాముడు ఆవిష్కరించారు. మండల కార్యదర్శి మహబూబ్ భాషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి నారాయణ జిల్లా ఉపాధ్యక్షులు బి వీరశేఖర్‌లు మాట్లాడుతూ జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో గత 20రోజుల కాలంగా వలసలు పెరిగాయని వలసల నివారణ కోసం ప్రభుత్వం, ప్రభుత్వాధికారులు కానీ చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకునేందుకు అందరు ఐక్యంగా ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్బాటంగా ప్రకటించి ప్రారంభించిన జగనన్న కాలనీల పరిస్థితి చాలా దుర్భరంగా ఉందని ఆర్థికంగా ఎటువంటి బిల్లులు మంజూరు చేయకుండ లబ్దిదారులను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. వ్యకాస కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు పరమేష్, బజారి, శ్రీరాములు, సూరి, అశోక్, బడే, ఓంకార్, దస్తగిరి, కౌలుట్ల, రాముడు తదితరులున్నారు.

**నూతన కమిటీ ఎన్నిక :** వ్యవసాయ కార్మిక సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎం నాగేష్, కార్యదర్శిగా ఎం మహబూబ్‌భాషా, ఉపాధ్యక్షులుగా యూసుఫ్‌భాషా, సి బజారి, సహాయ కార్యదర్శులుగా కరివేముల రాముడు, కోటకొండ రాముడుతో పాటు 8మంది కమిటీ సభ్యులనుఎన్నుకోవడం జరిగింది.

## శాఖాహారం తిని ఆరోగ్యాన్ని కాపాడుకోండి

– వెల్దుర్తిలో శాఖాహార సద్భావన మహా ర్యాలీ

**వెల్దుర్తి, నవంబర్ 11, ప్రభాతవార్త :** శాఖాహారం తిని ఆరోగ్యాన్ని జీవితాన్ని కాపాడుకోవాలని వెల్దుర్తి బ్రహ్మేశ్వర పిరమిడ్ ధ్యానకేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు ధ్యానయోగి జి.శంకరయ్య అన్నారు. స్థానిక శ్రీ విద్యానికేతన్ పాఠశాల నుంచి శుక్రవారం విద్యార్థులు చేపట్టిన ర్యాలీని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించారు. మాంసహారం మానాలని, దురలవాట్లలో ఒకటైన మద్యాన్ని మానాలని, స్వాతంత్ర్య సమర యోధుల చిత్రపటాలను, సుభాష్‌పత్రీజీ చిత్రపటాలతో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఎందరికో ధ్యానం చేసుకుంటూ ఆధ్యాత్మికం వైపు పయనింపచేస్తూ, ఆరోగ్యం కాపాడుకోవాలని పరితపిస్తున్న రిటైర్ ్డ తెలుగు ఉపాధ్యాయులు జి.శంకరయ్య సేవలను ప్రభుత్వం గుర్తించి అవార్డులతో సత్కరించాలని హరిసింహానాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యానికేతన విద్యాసంస్థల ప్రతినిధులు రమణాచలం, హరినాథ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సమావేశం

**ఓర్వకల్, నవంబర్11, ప్రభాతవార్త ;** కర్నూలు పట్టణంలోని దేవీ ఫంక్షన్‌హాలులో ఆర్‌టీఎస్ సమావేశం ఉందని, ఓర్వకల్ మండల అన్ని గ్రామ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లు, గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా రావాలని టీడీపీ పార్టీ అధ్యక్షుడు మీనిగె గోవిందరెడ్డి పిలునిచ్చారు. సమావేశంలో అందరూ పాల్గొనాలన్నారు. గ్రామస్థాయిలో పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యలపై ప్రభుత్వంపై పోరాడాల్సిన విషయాలపై మీటింగ్‌లో చర్చించడం జరుగుతుందన్నారు.

## దాతృత్వానికి దక్కిన సత్కారం



ఎర్రగుంట్ల ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థులు

**డోన్, నవంబరు 11, ప్రభాతవార్త :** ఆకాశన్నంటుతున్న ధరలతో రియల్ ఎస్టేట్ రంగానికి రెక్కలొచ్చాయన్నది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం. అటువంటి పరిస్థితుల్లో తాము చదువుకున్న పాఠశాల ఇబ్బందుల్లో ఉందని తెలిసి అందులో చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఎంతో పెద్దమనసుతో స్పందించి ఆర్థికంగా చేయూతను అందించడం నిజంగా ఇతర గ్రామాలకు సైతం స్ఫూర్తిదాయకం అని చెప్పవచ్చు. డోన్ మండలంలోని ఎర్రగుంట్ల ప్రాథమికోన్నత పాఠశాల భవనానికి అదనపు తరగతి గదులుల కొరత తీవ్రతరమైంది. గదులకు నిధులైతే ఉన్నాయికాని గదులను నిర్మించేందుకు స్థలం మాత్రం ఎవ్వరూ ఇచ్చేందుకు ముందుకు రాలేదు. దీంతో ఆ పాటశాల ప్రధానోపాధ్యాయులు డి పద్మాబాయి గ్రామస్థులకు స్థలం ఇబ్బందిని గురించి విన్నవించుకుంది. దీంతో అదే పాఠశాలలో చదివిన డోన్‌లో నివాసముండే పూర్వ విద్యార్థులైన సందు నాగరాజు, బలరాముడు ఇరువురు కలసి పూర్వ విద్యార్థులనంతా చేరదేసారు. ఒకానొక రోజు సమావేశాన్ని ఏర్పాటుచేసుకుని స్థలం కేటాయిస్తే మన ఊరు..మన బడి బాగుబడతాదని చెప్పడంతో పూర్వ విద్యార్థులంతే ఒకే మాటతో స్పందించారు. పాఠశాల పక్కనే అదనపు తరగతి గదులు నిర్మాంచాలనుకున్న స్థల యజమాని దగ్గరకు వెళ్లి స్కూల్‌కోసం తృణమో ఫలమో తీసుకుని ఇవ్వాలని కోరారు. వారుకూడా స్పందించడంతో స్థలానికి సరిపడ డబ్బును వారికి అందజేసి స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకుని పూర్వ విద్యార్థులంతా కలసి రిజిస్ట్రేషన్ పత్రాలను పాఠశాలకు అందజేసే కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. హెచ్ఎం పద్మాబాయి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖాధికారి ప్రభాకర్, ప్రత్యేక ఆహ్వానితులుగా స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రామనర్స ప్పలతోపాటుపూర్వవిద్యార్థులంతా హాజరయ్యారు.

**దాతృత్వానికి దక్కిన సత్కారం:** స్థలం పత్రాలను ఎంఇఓ ప్రభాకర్‌కు పూర్వవిద్యార్థులంతా అందజేయగా ఎంతో మంచి కార్యక్రమాన్ని చేపట్టిన వీరిని సత్కరించడం సముచితమని భావించిన పాఠశాల హెచ్ఎం, అద్యాపకులు కలసి స్థలానికి సహకరించిన పూర్వవిద్యార్థులను జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఇఓ ప్రభాకర్ మాట్లాడుతూ పుట్టిన ఊరికోసం చదివిన పాఠశాల సమస్యను పరిష్కరించేందుకు ముందుకు రావడం హర్షించదగ్గ విషయమన్నారు. భవిష్యత్‌లోకూడా పాఠశాలకోసం తమవంతు సహకారాన్ని అందజేస్తామని సందు బలరాముడు, సందు నాగరాజులు తెలిపారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కనకదాసు 535వ జయంతి

**కర్నూలు న్యూసిటీ, నవంబరు 11, ప్రభాతవార్త:** భారతీయ తత్వవేత్త, సంగీతకారుడు, కవి అయిన కనకదాసు 535వ జయంతి సందర ్భంగా కరూ ్నలు జిల్లా తెలుగ ుదేశం పార్టీ కార్యాలయంలో కురువ సాధికార కమిటీ పార్లమెంటు కన్వీనర్ కె వెంక ేట్ అధ్వర్యంలో కనకదాసు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లులుఅరి ్పంచారు. ఈకార్యక్రమానికి కర్నూలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కోడుమూరు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి అకెపోగు ప్రభాకర్, ముఖ్య అతిథులుగా హాజరుగాక రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి 8వ వార్డు కార్పొరేటర్ కురువ పరమేష్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి నంద్యాల నాగేంద్ర, రా ష్ట్ర విభిన్న ప్రతిభా వంతుల కమిటీ ప్రధాన కార్యదర్శి ఎల్లప్ప, అంజి, అడ్వకేట్ ప్రసాద్, శివయ్య, చిన్న, మారెన్న, పేరపోగు రాజు, సనా, మహానంది, శివ, నాగరాజులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో దుస్తుల పంపిణీ

**పత్తికొండ, నవంబర్11, ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణం హోసూరు రోడ్డులో ఉన్న వృద్ధాశ్రమంలో మాజీ మంత్రి ఎస్వీ సుబ్బారెడ్డి కుమార్తె, మాజీ ఎంపిపి నాగరత్నమ్మ పుట్టిన రోజును పురస్కరించుకుని ఆమె వృద్దులకు దుస్తుల పంపిణీ చేశారు. నాగరత్నమ్మ పుట్టిన రోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎవరు ఊహించని రీతిలో ప్రజలు తరలివచ్చారు. ఈ జనసందోహాన్ని చూసి పట్టణ ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో పల్లె ప్రతాప్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, బొరుగుల బట్టీ బాలిరెడ్డి, మధుసూదన్, అమీర్‌రెడ్డి, మసాల వీరేష్, పాల్‌బాషా, దస్తగిరి, జర్నలిస్ట్ నాయకులు లక్ష్మినారాయణ, రాజేష్, రమేష్, రాముడు, చక్రాల రాముడు, ఇర్ఫాన్, మొట్టి కృష్ణ, హనుమంతు, అశోక్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులతో ఈకేవైసీ చేయించాలి

**కౌతాళం, నవంబర్11, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన కౌతాళంలోని ఆర్‌బీకేలో శుక్రవారం మండలంలోని వాలంటీర్లకు వ్యవసాయశాఖ తరపున సమావేశం నిర్వహించారు. వ్యవసాయ అధికారి, మండల అభివృద్ధి అధికారి కలిసి సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా పీఎం కిసాన్ యొక్క ఈకేవైసీ ఈనెల 19వ తేదీ లోపల మండలంలో 4700 మంది రైతులు చేయించుకోవాలని, ఇందుకు వాలంటీర్లు సహకరించి రైతులతో ఈకేవైసీ చేయించడం కోసం జాయింట్ కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ యొక్క సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. కావునా రైతులందరూ కూడా సహకరించి వాలంటీర్లు ద్వారా పీఎం కిసాన్ ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. లేనిపక్షంలో వారికి పీఎం కిసాన్ అమౌంట్ మొత్తం జమ చేయబడదన్నారు. ఈ సమావేశంలో వాలంటీర్లు, వీఏఓలు, ఎంపీఈఓలు హాజరయ్యారు.

## మిడుతూరులో విద్యుత్ షాక్‌పై ట్రాన్స్‌కో విజిలెన్స్ పోలీసుల విచారణ

**మిడుతూరు, నవంబర్11, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన మిడుతూరులో ఇటీవలపొలంలో మధుసూదన్‌రెడ్డి అనే రైతుకు విద్యుత్ షాక్ తగిలి కోలుకుంటున్నాడు. కాగా ఈ ప్రమాద సంఘటనపై ట్రాన్స్‌కో విజిలెన్స్ పోలీసు హెడ్ కానిస్టేబుల్ మురళి, కానిస్టేబుల్ వేణునాయుడు శుక్రవారం ప్రమాదం జరిగిన పొలం ప్రాంతానికి వెళ్లి విచారణ చేపట్టారు. ఈ సంఘటనపై విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్ సంపత్‌ను విద్యుత్ ప్రమాదానికి గురైన రైతు మధును విచారించారు. ఈ నివేదికను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని వారు చెప్పారు.

## ఖరీఫ్‌లో నష్టపోయిన రైతుల వివరాలను సేకరించండి..

–వ్యవసాయ సలహా మండలి మండల అధ్యక్షులు మురళీమోహన్‌రెడ్డి..

**కోసిగి, నవంబరు 11, ప్రభాతవార్త :** ఖరీఫ్ సీజన్‌లో రైతులకు జరిగిన పంట నష్ట వివరాలను సేకరించి ప్రభుత్వానికి పంపాలని వ్యవసాయ సలహా మండలి మండల అధ్యక్షులు మురళీమోహన్‌రెడ్డి కోరారు.. శుక్రవారం స్థానిక స్త్రీశక్తి భవన్‌లో వ్యవసాయాధికారి రాజు ఆధ్వర్యంలో మండల వ్యవసాయ సలహా మండలి సర్వసభ్య సమావేశం నిర్వహించారు..ఈ సమావేశానికి సలహా మండలి అధ్యక్షులు మురళీమోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు చాలా విచారకరంగా ఉన్నారని, ఇటీవల కురిసిన వర్షాలకు చేతికొచ్చిన పంటలు అన్ని కూడా పోయాయన్నారు.. దీంతో ప్రతి రైతు తీవ్రంగా నష్టపోయారని, కావున వ్యవసాయాధికారులు గ్రామాలలో పర్యటించి నష్టపోయిన రైతు పంటల వివరాలను సేకరించి జిల్లా అధికారులకు నివేధికను పంపాలన్నారు.. ముఖ్యంగా ప్రతి రైతు కూడా నకిలి విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.. ప్రభుత్వం అందిస్తున్న రాయితీ వేరుశనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకునేలా గ్రామాల్లో వ్యవసాయాధికారులు అవగాహన కల్పించాలన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లవకుశ ఈరన్న, వ్యవసాయ సలహా మండలి ఉపాధ్యక్షులు బెట్టన్నగౌడ్, నాయకులు నాడిగేని నాగరాజు, జగదీష్‌స్వామి, సలహా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## గో బ్యాక్ మోడీ అంటూ ప్లకార్డులతో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

**బేతంచెర్ల, నవంబర్11, ప్రభాతవార్త:** రాష్ట్రానికి అడుగడుగునా తీరని అన్యాయం చేస్తూ ప్రభుత్వ రంగంలో ఉన్న పరిశ్రమలను ప్రైవేటీకరణ చేసేందుకు విశాఖకు వస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ గో బ్యాక్ అంటూ సీపీఐ, ఏఐటీయుసీ, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్‌ల నాయకులు శుక్రవారం నిరసన తెలిపారు. దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ రాష్ట్రానికి ఎన్నో హామీలను ఇచ్చి వాటిని తుంగలో తొక్కారన్నారు. పార్లమెంట్‌లో చేసిన చట్టాలను అమలుచేయని ప్రధాని రాష్ట్రానికి ఏ ముఖం పెట్టుకుని వస్తున్నారని వారు ప్రశ్నించారు. ఆంధ్ర రాష్ట్రానికి రాజధానిగా అమరావతికి చెంబుడు నీళ్లు, పిడికెడు మట్టివేసి శంకుస్థాపనచేసి నేటికి పూర్తి చేయలేదన్నారు. ఎంతో మంది ఉద్యమకారులు పోరాడి తెచ్చుకున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణకు పూనుకున్న ప్రధాని గో బ్యాక్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. వీటితోపాటు ఏ ఒక్క ప్రభుత్వరంగ సంస్థలకు శంకుస్థాపన చేయని ప్రధాని రాష్ట్రానికి వస్తే విద్యాలయాలనే ఉద్యమాలకు నిలయాలుగా మార్చుకుని ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు యన్న భార్గవ్, ఉదయ్ కుమార్, దస్తగిరి, విజయ్, మంజు, తిరుమలేష్, జగదీష్, ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గంజహళ్ళిలో రూ.20లక్షలతో సీసీరోడ్డు పనులు ప్రారంభించారు

– ఐరన్‌బండలో రూ.20లక్షలతో సీసీరోడ్డు ప్రారంభం

**గోనెగండ్ల నవంబరు 11 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గంజహళ్ళి, ఐరన్‌బండ గ్రామలలో సీసీరోడ్డు, డ్రైనేజీల పనులను ఎమ్మిగనూరు నియోజకవర్గం వైకపా సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి.ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ భూమిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామ సచివాలయం పరిధిలోని అభివృద్ధి పనుల కోరకు సీఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నిధులను విడుదల చేశారని అన్నారు. దీంతో గంజహళ్ళి గ్రామానికి రూ.20లక్షలతో సీసీరోడ్డు పనులు ప్రారంభించారు. అలాగే ఐరన్‌బండ గ్రామానికి రూ.20లక్షలతో సిసిరోడ్డుకు భూమి పూజల నిర్వహించారు. ప్రతి గ్రామం అభివృద్ధి బాట పడుతుందని ఆయన అన్నారు. ఇప్పటికే పలు సంక్షేమ పథకాలు అమ్మచేసిన ఘనత మన రాష్ట్ర సీఎంకే దక్కుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు బందెనవాజ్, సర్పంచ్ రాముడు, తిరుమలరెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్‌ఛైర్మన్ మన్సూరు, బాస్కర్‌రెడ్డి, మండల కన్వీనర్ దొరబాబు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నజీర్ అహ్మద్, బంజహళ్ళి గ్రామా నాయకులు లోకేనాథ్‌రెడ్డి, మల్లేష్, వెంకటేష్, వెంక్రాముడు, మానిక్‌రెడ్డి, శివప్రసాద్, కాంట్రక్టర్ అమరేశప్ప, ఐరన్‌బండ గ్రామా వైసిపి ఎంపీటీసీ మునిరెడ్డి, ముల్లా పెద్దవలి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చామకాల్వలో మగపిల్లవాడి మృతదేహం లభ్యం

**నంద్యాల క్రైం, నవంబరు 11, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలో చామకాల్వలో పసికందు మగపిల్లవాడి మృతదేహం లభ్యమైంది. రోజుల పసికందును గుర్తుతెలియని వ్యక్తులు చామకాల్వలో పడేసిన సంఘటన శుక్రవారం స్థానికుల కంటపడిన సంఘటన జరిగింది. కాల్వలో మృతదేహాన్ని గుర్తించిన గోపాల్‌నగర్ వాసులు స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇచా ్చరు. విషయం తెలుసుకున్న టూటౌన్ పోలీసులు చామకాల్వపడేసిన బాలుని మృతదేహాన్ని పరిశీలించారు. మగపిల్లవాడి మృతదేహంగా గుర్తించిన పోలీసులు ఏవరు ఇక్కడపాడవేసింటారు అనే వాటిపై విచారణ చేశారు. చిన్నారికి అసుపత్రి ట్యాగ్ ద్వారా తల్లిదండ్రులను గుర్తించే ప్రయత్నం చేస్తున్నట్లు పోలీసుల సమాచారం.

## వైసీపీ ముస్లిం మైనార్టీ నాయకుడి మృతికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సంతాపం

**బనగానపల్లె, నవంబర్11, ప్రభాతవార్త:**

బనగానపల్లె పట్టణంలోని ఖాజీవాడలో వైసీపీ ముస్లిం మైనార్టీ నాయకుడు గౌండా షహీద్ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. స్థానిక వార్డుమెంబర్ సురేష్ ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గౌండా షహీద్ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి షహీద్ కుటుంబ సభ్యులు బషీర్, ఖలీల్, షాను, అనిఫ్‌లతో మాట్లాడుతూ మీ తండ్రి షహీద్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇస్తు మీకు ఎప్పుడు ఏ సహాయం కావాలన్న తనను సంప్రదించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వారికి సూచించారు. ఎమ్మెల్యే వెంట సురేష్, గోరేసా, మాబాషా, ఆంసేన్ ఖాజా, ఆంసేన్, హాసన్, జమాల్, జానూన్ తదితరులు ఉన్నారు.

## ఉల్లి, టమోటా పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

– టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు

**తుగ్గలి, నవంబరు 11, ప్రభాతవార్త :** ఉల్లి, టమోటా పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతన్నను ప్రభుత్వం ఆదుకోవాలని టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు, నాయకులు సాంబశివారెడ్డి, ఎస్‌సి సెల్ అధ్యక్షుడు తిరుపాల్, రాతన మనోహర్‌చౌదరిలు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని రాతన గ్రామంలో టిడిపి మండల కమిటీ ఆద్వర్యంలో ఉల్లి పంట రైతులను ఆదుకోవాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉల్లిచేసిన మేలు తల్లి చేయదంటారు కానీ ఈ ఏడు ఉల్లి, టమోటా సాగు చేసిన రైతుల కళ్లల్లో కన్నీరు పెట్టిస్తోందన్నారు. దీంతో ఉల్లి, టమోటా పంటలకు మద్దతు ధర లేక రైతులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర లభించకపోవడంతో రైతులు తమ పొలాల్లోకి గొర్రెలు, మేకలు, పశువులను వదులుతున్నారని కనీసం ఈ ఏడాదైనా రైతులకు మద్దతు ధర కల్పిస్తే గట్టు ఎక్కుదాం అనుకున్న రైతులకు మద్దతు ధర లేకపోవడంతో నిరాశ, నిస్పృహే మిగిలిందన్నారు. దీంతో రైతులు ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో అష్టకష్టాలు పడుతున్నారన్నారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకుని పంటలకు మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరారు. లేనిపక్షంలో రైతులకు ఆత్మహత్యలే శరణ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా మండలి అధ్యక్షురాలు ఈరమ్మతో పాటు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

– సర్పంచ్ బండారు సుహాసిని

**మద్దికెర, నవంబరు 11, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ బండారు సుహాసిని తెలిపారు. శుక్రవారం ఆయా కాలనీల్లో దోమలు వ్యాప్తి చెందకుండ ఫాగింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ మద్యకాలంలో దోమలు అధికంగా ఉండడంతో గ్రామంలోని వీధివీధికి పంచాయతీ కార్మికులు వెళ్లి ఫాగింగ్ స్ప్రే చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గ్రామంలోని ప్రజలు వారి వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సలహాదారుడు బండారు ఆంజనేయుడు, వార్డు మెంబర్లు బాలచంద్ర, కవిరెడ్డికృష్ణ, గద్దల ప్రసాద్‌లతో పాటు రాజేష్, రామ్మూర్తి, పంచాయతీ పాల్గొన్నారు.

## నిర్లక్ష్యంవల్లే విద్యుత్ ప్రమాదాలు జరుగుతాయి - ఈఈ శ్రీనివాసబాబు

**పగిడ్యాల, నవంబరు 11, ప్రభాతవార్త :** నిర్లక్ష్యంవల్ల విద్యుత్ ప్రమాదాలు జరుగుతాయనీ ఈఈ శ్రీనివాసబాబు అన్నారు. స్థానిక అదర్శపాఠశాలలో శుక్రవారం విద్యుత్ ప్రమాదాల నివారణపై ఎంఇఓ సుభాన్ అధ్యక్షతన విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఈ మాట్లాడుతూ తడిచేతులలో స్విచ్చులు వేయరాదన్నారు. స్విచ్చువేసి విద్యుత్ బల్లులు పెట్టరాదనీ, చార్జింగ్ కోసం గాని స్విచ్చుఅఫ్‌చేసి పెట్టాల న్నారు. అర్థ్‌ఏర్పాటు చేయడం వల్ల కొంత వరకు ప్రమాదాలు నివారించ వచ్చన్నారు. డిఇ శ్రీనివాసులు, ఎఇ క్రాంతి కుమార్, రాష్ట్రహౌసింగ్ కోర్పోరేషన్ డైరెక్టర్ రమావేది, మాజీ జెడ్పీటిసి నాగిరెడ్డి, ప్రిన్సిపాల్ సుజన, సర ్పంచ్ శేషన్న, విద్యుత్ శాఖ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసి, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేయాలి

**నందికొట్కూరు, నవంబర్ 11, ప్రభాతవార్త:** బీసి, ఎస్సి, ఎస్టీలకు న్యాయం చేయాలని, ఈఢబ్ల్యూఎస్ రిజర్వేషన్లను పున:సమీక్షించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు సి.కురుమూర్తి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద నిరసన తెలిపారు, ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు భారతదేశంలో అత్యున్నత న్యాయస్థానం అయినటువంటి సుప్రీంకోర్టు ఇచ్చిన ఈఢబ్ల్యూఎస్ 10శాతం రిజర్వేషన్ తీర్పును నిరసిస్తూ 15శాతం ఉన్నటు వంటి ఓసీలు 80 శాతం పదవులు అనుభవిస్తున్న వారికి 10 శాతం రిజర్వేషన్లు నష్టదాయకమన్నారు. ఓసీలు 15 శాతం వుంటే అగ్రవర్ణ పేదలు రెండు శాతం మాత్రమే ఉన్న వారికి 10శాతం కల్పించడం రాజ్యాంగ విరుద్దమన్నారు. 60శాతం ఉన్న బీసీలకు 27శాతం ఇవ్వడం దారుణమన్నారు. కులం పేరుతో వివక్షతకు గురైన వర్గాల వారికి సమప్రాతినిథ్యం దక్కడం కోసమే భారత రాజ్యాంగం రిజర్వేషన్ వ్యవస్థ ఉందని రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 (4),16(4)స్పష్టంగా తెలియజేశాయి. కావున సుప్రీంకోర్టు తీర్పును పున:పరిశీలించాలని ఆయన కోరారు. జాతీయ బీసి సంక్షేమ సంఘం నాయకులు గోకారి, సి.డి.ఆంజినేయులు, బలరాముడు, విజయ్, శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్తకనకదాసు జయంతి ఉత్సవాలు

**ఆలూరు, నవంబరు 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మొలగవల్లి గ్రామంలో మాదాసి-మాదారి కురువ సంఘం ఆధ్వర్యంలో శ్రీభక్త కనకదాసు 535వ జయంతి వేడుకలను ఆలూరు ఎంపిపి కురువ శ్రీరాములు, ఆలూరు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ చిన్నఈరన్నల ఆద్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేశారు. శుక్రవారం గ్రామానికి చెందిన లక్ష్మిరెడ్డి కుటుంబ సభ్యులు, పచ్చారి రాజు దంపతులు కలిసి మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ భక్తకనకదాసు చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులర్పించారు. అనంతరం గ్రామపురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. మండల పరిధిలోని పెద్దహోతూరు, ఆలూరు తదితర గ్రామాల్లో కురువ కులభాందవులు శ్రీభక్తకనకదాసు జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదాసి-మాదారి కురువ సంఘం రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్మోహన్, ఉపాధ్యాయులు క్షత్రప్ప, వన్నప్ప, రంగన్న, వివేకానంద స్కూల్ కరస్పాండెంట్ సురేష్, జొహరాపురం వెంకటేశులు, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

## “కమనీయం అయ్యప్పస్వామి గ్రామోత్సవం’

**కొలిమిగుండ్ల, నవంబరు 11, ప్రభాతవార్త :** భక్తి పారవశ్యమైన గీతాలు .. డప్పు వాయిద్యాల నడుమ అయ్యప్పస్వామి గ్రామోత్సవం మండల కేంద్రమైన కొలిమిగుండ్లలో కమనీయంగా సాగింది. శుక్రవారం సాయంత్రం సాయినాథ మినరల్స్ ఎండి, వైసీపీ యువనాయకులు పేరం నందకిశోర్‌రెడ్డి, గురుస్వాముల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో అయ్యప్పస్వామిని వుంచి, గ్రామ పుర వీధుల గుండా వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు పేరం సత్యనారాయణరెడ్డి, అయ్యప్ప మాలాధారులు జయరాముడుయాదవ్, నరసింహారెడ్డి, నాని, రఘు, గోవర్ధనరెడ్డి, ఓబయ్య పలువురు అయ్యప్ప స్వామి మాలాధారులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## నేడు మెగా లోక్ అదాలత్

**కోవెలకుంట్ల, నవంబరు 11, ప్రభాతవార్త :** నేడు మెగా లోక్‌అదాలత్ కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు కోవెలకుంట్ల జూనియర్ సివిల్ జడ్జి అబ్దుల్ రహమాన్ చెప్పారు. హైకోర్టు అదేశాల మేరకు నేడు ఎపి వ్యాప్తంగా లోక్ అదాలత్ కార్యక్రమము నిర్వహిస్తున్నారని చెప్పారు. కక్షీదారులు ఈ అవకాశము సద్వినియోగము చేసుకుని రాజీనే రాజమార్గము అనే సిద్ధాంతమును పాటించాలని చెప్పారు. ఈ అదాలత్ కార్యక్రమమును ప్రతి ఒక్కరు ఉపయోగించుకుని ఇరువర్గాలు కక్షలతో మీ కుటుంబాలను చిన్నా బిన్నము చేసుకుండా గ్రామంలో అందరు కలిసి మెలసి బ్రతుకాలని హైకోర్టు ఈ కార్యక్రమము ఏర్పాట్లు చేసిందని చెప్పారు. నేటి ఉదయము 10గ నుండి ఈ మెగా లోక్‌అదాలత్ కార్యక్రమము నిర్వహిస్తున్నామని జడ్జి చెప్పారు.

## అయ్యప్పస్వామి పూజా కార్యక్రమానికి హాజరైన బీసీ ఇందిరారెడ్డి

**బనగానపల్లెరూరల్, నవంబర్11, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణానికి చెందిన టీడీపీ నాయకుడు కొణిదేల పుల్లారెడ్డి మరియు నాగేంద్రారెడ్డిల ఆహ్వానం మేరకు కార్తీకమాసం సందర్భంగా అయ్యప్పస్వామి పూజా కార్యక్రమానికి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వామి మాలదారులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

